neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 15 శుక్రవారం మే 2026 సంపుటి : 15 సంచిక :360 పేజీలు 12 వెల : 5/-

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో

# సర్ ప్రక్రియ...

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన

02




# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

- తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్



బీజింగ్,మే14నీలగిరివార్త

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ...మిగతా 2 లో...



## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

హైదరాబాద్,మే14నీలగిరివార్త

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారత దేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.

...మిగతా 2 లో...



## మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

- స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత
- స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర
- సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో చైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

- పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు
- పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి
- పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య


“నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.”

...మిగతా 2 లో...



# కేరళ సిఎంగా విడి సతీశన్

- ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్
- పదరోజుల కసరత్తు అనంతరం ప్రకటన



తిరువనంతపురం,మే14నీలగిరివార్త

కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. ...మిగతా 2 లో...

## కేరళ సిఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

- ఆయనకు పదవి దక్కడం సముచిత గుర్తింపు అని వెల్లడి

2 లో





## భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

- ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

భద్రాద్రి కొత్తగూడెం,మే14నీలగిరివార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ..

...మిగతా 2 లో...

# చివరిగింజ వరకు కొంటాం

- రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలసి పాలువురు ధాన్యం కనుగోళ్లు పరిశీలన





ఖమ్మం,మే14నీలగిరివార్త

రాష్ట్రంలో రై తులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారిఒస్తోందని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

# మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు.సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో చైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు.సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు.తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# కేరళ సీఎంగా విడి సతీశన్

మొదటిపేజీ తరువాయి

2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్ కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

## వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

## బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

హైదరాబాద్,మే14నీలగిరివార్త

బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరపున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా దుమ్మొకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హాజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం

అమరావతి,మే14(నీలగిరివార్త:

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువాంచేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# కేరళ సిఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మే14నీలగిరివార్త

కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భద్రాద్రిని దర్శంచుకున్న తుమ్మల

మొదటిపేజీ తరువాయి

శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పర్యాటక రంగంలో భారత్ - అమెరికా బంధం

అమరావతి,మే14నీలగిరివార్త:

పర్యాటక రంగంలో భారత్ – అమెరికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ గురువారం జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు కురపించింది. అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే పక్రియలో ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ – అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.

# చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం

## రెండున్న గంటలపాటు నిలిపివేత

నల్లగొండ,మే14నీలగిరివార్త

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రైయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ట్రైన్‌లో ఫ్యాన్లు, ఎసిలు పనిచేయకపోవడంతో నానాయాతన పడ్డారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

హైదరాబాద్,మే14(నీలగిరివార్త

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం– కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న లు ఉంటుందని అంచనా.బడా బాబుల పిల్లలే టా÷–గ్గ÷ట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటు న్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా–యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ...

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,మే14నీలగిరివార్త

దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా– నగర్ హవేలి– దమన్–దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి

ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

# చివరిగింజ వరకు కొంటాం

మొదటిపేజీ తరువాయి

యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెపశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

## సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ అన్నారు. గురువారం మైనంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి ,జగదీష్, పంచాయతీ కార్యదర్శి మాసారం అంబేద్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజమ్మ, ఎంఎల్ హెచ్ పి స్వాతి ,గ్రామస్తులు పాల్గొన్నారు




# హుజూర్ నగర్ నూతన ఎస్సై ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేతలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కు బదిలీపై వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చలిగంటి నరేష్ ని కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.పి.సి.సి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్ హెచ్ ఓ (ఎస్సైగా) నియామకమై బాధ్యతలు స్వీకరించిన చలిగంటి నరేష్ ని పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు,ముషం సత్యనారాయణ,బొడ్డు గోవిందరావు,పోతుల జ్ఞానయ్య, పోతనబోయిన రామ్మూర్తి,జింజిరాల సైదులు,శ్రీనివాస్ రెడ్డి, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.




# ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో హెల్త్ అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "విద్యా వారోత్సవాలలో" భాగంగా ఈరోజు కళాశాలలో ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో "హెల్త్ అవేర్నెస్"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్.రాజేష్ (మెడికల్ ఆఫీసర్ పి.హెచ్ సి చందంపేట) హాజరై పరిశుభ్రత మరియు కాలానుగున వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మానసిక ఒత్తిడి అనే అంశం పైన విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ డాక్టర్ ఆర్.రాజేష్ మానసిక ఒత్తిడి గురించి, నిద్రలేమి సమస్యల గురించి, ఆహారపు అలవాట్ల గురించి చాలా చక్కగా అవగాహన కల్పించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు ,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ వి.మకట్లాల్, డాక్టర్ ఎం.ప్రభాకర్, డాక్టర్ కె. రేణుక తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని మూడో వార్డు లో ఒక కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి, ఏఈ రాజు, కాంట్రాక్టర్ ఎడుదుడ్ల రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ చట్టరక్షణకై మే 15న గ్రామీణ బందులో పాల్గొనండి పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం స్థానిక పంచాయతీ కార్యదర్శులకు మెమోరాండాలు అందజేయాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపు

నేడు జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు తలపెట్టిన సమ్మెకు అనుమతించాలని స్థానిక ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేసిన జిల్లావ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ములకలపల్లి రాములు వ్యవసాయ కార్మికసంఘం నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 14**

మునగాల: మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ తెచ్చిన జిరాంజీ పథకాన్ని రద్దు చేసి యధావిధిగా మాత్మ గాంధీ జాతీయ చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు,ఆయన గురువారం మునగాల మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలో,కూలీల పని పదేశాన్ని సందర్శించి వారిని ఉద్దేశించివారు మాట్లాడారు, ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ, మోడీ సర్కార్ తీసుకువచ్చినట్టువంటి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటి ఇవ్వాలని ఆయన అన్నారు జిల్లాలో ఉన్న సమస్యల తో పాటు అట్లాగే జిల్లాలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని రెండు ఫోటోలు పద్ధతిని రద్దు చేయాలని మంచినీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ గ్రామీణ బందులో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులందరూ కూడా పాల్గొనాలని తెలిపారు, అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు మే 15వ తలపెట్టిన సమ్మెకు అనుమతించాలని స్థానిక మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కి సమ్మె నోటీసు అందజేశారు, ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు జూలకంటి విజయలక్ష్మి, నరసింహులగూడెం మాజీసర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంత స్వరూప, వ్యవసాయ కార్మికసంఘంజిల్లా కమిటీసభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి,వ్యవసాయకార్మిక సంఘం మునగాల మండల అధ్యక్షులు బచ్చలకూరి రాందాస్, ఉపాధి కూలీలు మెట్లు తదితరులు పాల్గొన్నారు.





# అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

-ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రతి ఒక్కరు అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం గన్యానాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు టిబిఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రామావత్ తులిసీరామ్,బొడ్డుపల్లి కృష్ణ, నేనావత్ నగేష్,తదితరులు పాల్గొన్నారు.



# కరివిరాల మోడల్ స్కూల్‌లో ఘనంగా 'బడిబాట' ప్రారంభం

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**


?నడిగూడెం, మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో 'బడిబాట' కార్యక్రమం గురువారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి మేడం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.?ప్రభుత్వ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు:ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోడల్ స్కూల్స్‌లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అత్యాధునిక వసతులు, మరియు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులో ఉన్నాయని ఆమె వివరించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడమే ఈ బడిబాట ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.?కరపత్రాల విడుదల:కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలతో కలిసి 'బడిబాట' అవగాహన పోస్టర్లు మరియు కరపత్రాలను విడుదల చేశారు. ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
?అందరి సహకారం:ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విశేషంగా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామస్థుల పాత్ర కీలకమని వారు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.?ముఖ్య శీర్షికల ఎంపికలు:?అక్షర సేద్యానికి అడుగులు: కరివిరాలలో బడిబాట ప్రారంభం
?సర్కారీ బడికి పదండి.. ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి పిలుపు?మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యా చైతన్యం




# అఖీఖామహోత్సవముకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన గ్రామసర్పంచ్ బొల్లం యమునా లింగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 14**

మునగాల:మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామంలో స్థానిక (ఆర్ఎంపి) వైద్యుడు, అక్షిత రిపోర్టర్, డివైఎఫ్ఐ నాయకులు షేక్ ఖాదర్, చాందిని,దంపతుల కుమారులు,కుమార్తె ఉస్మాన్, సల్మాన్, మెహర్ ఉన్నిషా,ల అఖీఖా మహోత్సవం కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు, సిపిఎం పార్టీ శాఖకార్యదర్శి దైద సైదులు, మండల రిపోర్టర్లు పాతకోట్ల నాగరాజు, షేక్ నాగుల్ మీరా, రాయల సతీష్,లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు,




# మోడల్ స్కూల్ లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

నూతనంగా ఏసీఈ గ్రూపు అందుబాటులోకి

ప్రిన్సిపల్ బూరా సైదయ్య గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 14**



మునగాల:మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో (2026-27) సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రారంభం అయినయని ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ తెలిపారు, గురువారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 13 నుండి 25 వరకు 10వ తరగతి ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులు ఆన్లైన్ ఫ్ట్రజూ:٦/స్త్రఎర్.వశ్రీఖఅ-స్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు, ఈ విద్యా సంవత్సరం నూతనంగా ఏసీఈ అనే కొత్త గ్రూపు విద్యార్థులకు అందుబాటులోకి రానుంది.ఈ గ్రూపులో అకౌంటెన్సీ,కామర్స్,ఎకనామిక్స్, ఆప్షనల్ సబ్జెక్టులు గా బోధించబడతాయి అని తెలిపారు,28,30 తేదీల్లో విద్యార్థుల ఎంపిక జాబితా ప్రకటించి సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అడ్మిషన్ ఇవ్వబడుతుంది.జూన్ ఒకటవ తారీఖు నుండి వీరికి తరగతులు నిర్వహించబడతాయి అని అన్నారు,కేంద్రీయ విద్యాసంస్థల తరహాలో నిర్వహించబడుతున్న మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, సౌకర్యవంతమైన వనరులు, టెక్స్ట్ బుక్స్,యూనిఫార్మ్, అన్ని సబ్జెక్టులకు సైన్స్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ వంటి అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం,బాలికలకు ప్రత్యేక ఆస్టల్ వసతి తదితర సౌకర్యాలతో అందరికీ అందుబాటులో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ మునగాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఉపయోగించాల్సిందిగా కోరారు.

# పేదల సొంతింటికల నెరవేస్తున్నాం

## టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇంద్రనగర్ 20 వార్డు కాలనీలో నూతన రెండు ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వచ్చి ఇందిరమ్మ పథకం లబ్ధిదారులైనటువంటి,తూపత్రి రాజు- నిర్మల, మరియు మొహమ్మద్ సుమేర్ ఆసియా నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటికి కావాల్సిన వంటకు సంబంధించిన డిన్నర్ సెట్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు త్వరలో సంత స్థలం లేనివారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరఫున కీలక ప్రకటన వెలువడుతుందని తెలిపారు కార్యక్రమంలో.మాజీ కౌన్సిలర్లు, మహమ్మద్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ అంజన్న, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్,ప్రధాన కార్యదర్శి, జూలూరి సుధాకర్, క్రీడా అధ్యక్షులు నర్సా గౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్,రంగ రమేష్ గౌడ్, పిడుగు సాయిబాబా,సునీల్ గౌడ్,మెహర్ బాబా గౌడ్,బల్ల శ్రీనివాస్, కోటి, ఆబిద్, మున్ను, శశి, ఆకాష్, హైమద్,రాహుల్ ఉన్నారు.

# యుద్ధవాతావరణం కారణంగా పెట్రోల్, డీజిల్ కొరత ను అధిగమించాలి

## పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎం పీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ మెట్రో రైలు ప్రయాణం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ద వాతావరణం నేపథ్యంలో మొన్న మన ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వీలైనప్పుడల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లు వాడాలని పిలుపునిస్తూ గురువారం రోజు మెట్రో రైలు లో ప్రయాణించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్లిష్టమైన సమయం లో సాధ్యమైనంత వరకు ఉమ్మడిగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లు వాడాలి అనే అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రయాణాలు చేస్తున్నాం అని ఈ కార్యక్రమం కి అందరి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ నాయకురాలు శ్రీ కళ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవెల్ల కుమార్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

పాపి రెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప లో ఉండే శ్రీకళ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రేవెల్ల కుమార్ ఆమెకి శాలువా తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కళ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు గా వార్డు మెంబర్ గా ప్రజల కి సేవలందిస్తూ ఉన్నాను మీ అందరీ ప్రేమ అభిమానాలు ఇలాగే ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాను నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరు రాములు కర్రే లక్ష్మణ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజన్న మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ప్రజా చైతన్యానికి వేదికగా నిలిచిందన్నారు 1943లో “కళ ప్రజల కోసం” అనే ఆశయంతో భారత ప్రజా నాటక సంఘం స్థాపించబడిందని అదే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్యమండలి ఏర్పడిందని తెలిపారు ప్రజా సమస్యలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం జానపద కళలను పరిరక్షించడం సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజా పోరాటంలో ప్రజానాట్యమండలి కీలక పాత్ర పోషించిందని “మా భూమి”, “ముందడుగు” నాటకాలు, “కష్టజీవి” బుర్రకథ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపాయని గుర్తు చేశారు ప్రజానాట్యమండలి ద్వారా అనేక మంది ప్రముఖ కళాకారులు వెలుగులోకి వచ్చారని తెలిపారు ప్రస్తుతం కూడా ప్రజల సమస్యలపై కళారూపాలను రూపొందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సీనియర్ నాయకులు తండా మొండయ్య గ్రామ కార్యదర్శి వేముల కృష్ణకర్ నాయకులు బిల్కూరు తులసిరామ్ ఎర్ర ప్రకాష్ రాజం రాజు ఎండీ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు



# నూకలమర్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి డోర్ టు డోర్ బడిబాట కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పిహెచ్ఎస్ నూకలమర్రి మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి డోర్ టు డోర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందశీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించండి. విశాలమైన తరగతి గదులు, విశాలమైన ఆటస్థలం, అన్ని రకాల పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ కూడా అందించబడును. ఉదయం రాగి జావ,డిజిటల్ క్లాసెస్, లైబ్రరీ ,ప్రతి పిల్లవానికి వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని విద్యను అందించడం జరుగుతుంది. ఇంగ్లీష్ మీడియం లోనే పూర్తిస్థాయి విద్యను బోధించడం జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అదేవిధంగా వి .గంగా దీక్షిత కు 555 మార్కులతో మండలంలో మంచి ర్యాంకు రావడం జరిగింది. ఐదుగురికి 500 పైన మార్కులు వచ్చాయి. ఈరోజు ఉన్న ఈ పోటీ ప్రపంచంలో పోటీపడే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందుకే మన ఊరి పాఠశాలను మన కాపాడుకొని పిల్లలకు మంచి ఉజ్వల భవిష్యత్తును అందించాలని ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను గ్రామ పెద్దలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ రజిత మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ అశోక్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతలకుంటలో ‘నీతా శారీస్ అండ్ స్టైల్స్’ నూతన షోరూమ్ ఘనంగా ప్రారంభం

## తక్కువ ధరకే నాణ్యమైన చీరలు అందిస్తాం: నీతా శారీస్ అండ్ స్టైల్స్ నిర్వాహకురాలు నీతా

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 14) :**

సామాన్యుల నుండి సంపన్నుల వరకు అందరికీ అందుబాటు ధరల్లో, ఆధునిక శైలిలో వస్త్రాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ‘నీతా శారీస్ అండ్ స్టైల్స్’ నిర్వాహకురాలు నీతా పేర్కొన్నారు. గురువారం చింతలకుంట, అభ్యుదయ నగర్‌లోని ఎస్బీఐ బ్యాంక్ లైన్‌లో తమ నూతన షోరూమ్‌ను ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నీతా మాట్లాడుతూ.. “స్టైల్ మోర్ - స్పెండ్ లెస్” అనే నినాదంతో వినియోగదారులకు నాణ్యమైన చీరలను పరిచయం చేస్తున్నామని తెలిపారు. తమ షోరూమ్‌లో కేవలం రూ.150 నుండి రూ. 5,000 వరకు వివిధ రకాల చీరలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పట్టు, సెమీ పట్టు, పటోల, డోలా సిల్క్ మరియు డిజిటల్ ప్రింట్ చీరలతో పాటు డ్రెస్ మెటీరియల్స్ కూడా ఇక్కడ లభిస్తాయని చెప్పారు. ప్రత్యేకించి బయట మార్కెట్లో పదివేల రూపాయల వరకు పలికే వన్ గ్రామ్ గోల్డ్ చీరలను, ఇక్కడ కేవలం రూ. 2,500 నుండి రూ. 3,000 లోపే అందిస్తున్నామని ఆమె వెల్లడించారు. నేతలో చిన్నపాటి పొరపాట్లు (వీవింగ్ మిస్టేక్) ఉన్న చీరల కోసం ప్రత్యేక సెక్షన్‌ను ఏర్పాటు చేశామని, బయట రెండు వేల రూపాయలు ఉండే ఇటువంటి చీరలను కేవలం రూ. 500 నుండి రూ. 700 లకే విక్రయిస్తున్నామని ఆమె తెలిపారు. వినియోగదారులు నేరుగా వచ్చి తమకు నచ్చిన వస్త్రాలను పరిశీలించి కొనుగోలు చేయవచ్చని, ప్రతిరోజూ




సరికొత్త కలెక్షన్లు అందుబాటులోకి వస్తాయని ఆమె ఈ సందర్భంగా వివరించారు. తక్కువ బడ్జెట్‌లో నాణ్యమైన వస్త్రాల కోసం తమ షోరూమ్‌ను సందర్శించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 7095207520 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి





## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు, మే 14 నీలగిరి వార్త :**

రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం తాండూర్, యాలాల్ మండలాలలో లక్ష్మినారాయణ పూర్,అగ్గ నూర్, గోనూర్ గ్రామాలలో శ్రీ బాలాజీ రైస్ మిల్లు,వెంకట పద్మావతి రైస్ మిల్లలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు.రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు.ఈ సందర్బంగా లారిలో లోడింగ్ చేస్తున్న ప్రక్రియ ను దగ్గరుండి పరిశీలించారు.తాండూర్ మండలం లో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.సందర్శన సమయంలో లారీలోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు.మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి కలెక్టర్ ఆదేశించారు.ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.కలెక్టర్ పర్యటనలో డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ ,డి ఎస్ ఓ సుదర్శన్, తహసీల్దార్ లు తారసింగ్,వెంకట స్వామి రైతులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్యా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు





## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు, మే 14 నీలగిరి వార్త :**

ఆధునిక విద్యా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారిఆధునిక విద్యా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.

గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్లలో ఎంతమంది పాస్ అయ్యారు వారి పర్సంటేజ్ ఎంత ,తెలంగాణ ప్రభుత్వం గత రెండు మూడు సంవత్సరంల నుండి చాలా పథకాలు ప్రారంభించడం జరిగిందన్నారు. 2024లో మార్చి నెలలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రారంభించడం జరిగిందని తెలిపారు. స్కూళ్లలో మైనర్ రిపేర్లు మంచినీటి సౌకర్యం ప్రభుత్వం విద్యార్థుల చదువుపై శ్రద్ధ తీసుకోవడం, ప్రతినెల పేరెంట్స్ మీటింగ్ ఇప్పుడు ఫ్రీ ప్రైమరీ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం బడిబాట కార్యక్రమంవికారాబాద్ జిల్లాలో 100 పాఠశాలలు ఫ్రీ ప్రైమరీ సెకండ్ విద్య ప్రారంభించడం జరిగిందన్నారు. హై స్కూల్ లలో గత సంవత్సరం 79% రాగా ఈ సంవత్సరం 91% వచ్చిందన్నారు. స్కూల్ కమిటీ మెంబర్స్ పాస్ పర్సంటేజ్ కొరకు శ్రమించినట్లయితే 100%. పర్సంటేజ్ వస్తదని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో కంటే ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నందున స్కూళ్లలో సమ్మర్ క్యాంపులు కూడా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. సమ్మర్ క్యాంపుల్లో ఇంగ్లీష్ సైన్స్ మ్యాథమెటిక్స్ పిల్లలకి చెప్పడం జరుగుతుందని వివరించారు. పిల్లలు పదవ తరగతి వచ్చేలోపు మంచి మార్కులు సాధిస్తారు, ఇంకా పై చదువులలో కూడా మంచి మార్కులు సాధించి ఇంజనీర్లుగా డాక్టర్లుగా ఎదుగుతారు కావున టీచర్లపై పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. టీచర్లు పిల్లలకి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తే పిల్లలు బాగా చదువుతారూ, టీచర్లతో పాటు పిల్లల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రతినెల పేరెంట్స్ మీటింగ్ జరుగుతున్నందున తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావలి అన్నారు.

వచ్చే విద్యా సంవత్సరానికి 100%. అటెండెన్స్ శాతం చేరుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తాండూరు మండల తహసిల్దార్, సాయిపూర్ ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 14):**

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన చైర్మన్‌గా బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రభాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నాగోల్ లోని వసంత విహార్ లో జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ దర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి బ్రాహ్మణ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సంక్షేమ కమిటీలో 33 జిల్లాల నుంచి అన్ని బ్రాహ్మణ సంఘాల నాయకులకు ప్రాతినిధ్యం వహించేలా అవకాశం ఇవ్వడం జరుగుతుందని, మంచి నాయకులను డైరెక్టర్లుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దేవదాస్ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... సమాజంలోని అన్ని వర్గాల మాదిరిగానే బ్రాహ్మణులు కూడా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఉన్నాయని అలాంటి నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా సమాజానికి సేవ చేసే వారిని సభ్యులుగా ఎంపిక చేసి పరిషత్తు ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అర్చక వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సంక్షేమ కోసం రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ 300 కోట్ల రూపాయల విడుదలచే కేటాయించిందని వెల్లడించారు బ్రాహ్మణ సంఘాలు ఉప సంఘాలు అన్ని ఏకతాటిపై వచ్చి పరిషత్తు అభివృద్ధికి సహకరించాలని వారు సూచించారు. గత ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తులు ఏర్పాటు చేసినప్పటికీ తగిన ప్రోత్సాహకాలు నిధులు అందించలేక పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్చకుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంటుంది అన్నారు ఈ సందర్భంగా చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు శ్రీధర్ బాబు కొండా సురేఖ కృతజ్ఞతలు తెలిపారు బ్రాహ్మణుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్రంలో ఉన్న ప్రతి బ్రాహ్మణ కుటుంబానికి అండగా నిలుస్తానని తెలిపారు పేద బ్రాహ్మణులకు ఆర్థిక విద్య వైద్య సహాయాన్ని అందించేందుకు ప్రత్యేక సహకార సంఘాన్ని ఏర్పాటు చేస్తామని నివాస సౌకర్యం లేని నిరుపేదలకు తక్కువ ఖర్చుతో గ్రో సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ పొన్నాల సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాల్రెడ్డి రాంరెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అధికార ప్రతినిధి శ్రీ సత్యం శ్రీరంగం పాటు ప్రోగ్రాం కన్వీనర్ నందిరాజు లక్ష్మీనారాయణ, సభ్యులు ఒక్క లంక శ్రీనివాస్ ఎంవీ శాస్త్రి ఆర్వి మూర్తి సంఘ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి వైయస్ఆర్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ హోంమంత్రి తానేటి వనిత, మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోటరామకృష్ణ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన . పుష్పగుచ్ఛం అందజేసి తిరుమలలో స్వామివారి పూజా అనంతరం అక్కడ నుంచి తీసుకొచ్చిన శాలువాను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి బహూకరించారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళి ముఖ్యమంత్రి కావాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్టు చెప్పారు



# జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు కు పరామర్శ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు తల్లి హేమలత ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా గురువారం ఐ.పంగిడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయనను పరామర్శించారు. తణుకు లోని టీవీ రామారావు స్వగృహంలో ఆయనను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారి లోజనసేన పార్టీ సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ, జనసేన బీసీ నాయకులుడీఎన్ఎల్ ప్రసాద్, ఉంగరాల సతీష్, చౌటుపల్లి రాంబాబు, కాసింశెట్టి శ్రీను, తోట మల్లేష్, మావూడూరి రాజు, భీమడోలు శ్రీకాంత్, తెలంగారెడ్డి గణేష్ తదితరులు ఉన్నారు



# బిజెపి ఆధ్వర్యంలో జనతా వారధి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిది**

కొవ్వూరు బీజేపీ కార్యాలయములో జనతా వారధి కార్యక్రమం గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమములో పలు సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు వచ్చినవి, కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామములో వెలసివునా సుబ్రహ్మణశ్వర స్వామి వారి ఆలయమునకు మూడు ఎకరాల 57సెంట్స్ భూమి కలదు, ఈ భూమి చాలావరకు అన్యాక్రాంతాము అయినదని ఆలయ పూజారి బిజెపి నాయకులకు వినతి పత్రం అందజేశారు. పలు సమస్యలపై ఫిర్యాదులు అందాయి వీటిని ఎంపీ పురందేశ్వరి , ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వారి దృష్టికి మరియు సంబదించిన అధికారుల వద్దకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ద్వారా తీసుకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బిజెపి నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెరుకూరి సాయి రాజు, బోడపాటి ముత్యాలరావు, పిల్లలమర్రి మురళి కృష్ణ, చిన్న తిరుపతి దేవస్థానం డైరెక్టర్ ముప్పరాజు శ్రీనివాసరావు, ఉప్పులూరి ప్రసాద్, బాధరాల ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,



# తాటి వనంలో యువకుడి దారుణ హత్య

## ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తాటి వనంలో యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గొడిశాల విజయ్ కుమార్ (30) ప్రతిరోజులాగే తన వృత్తి అయిన కళ్ళు గీసే పనిలో నిమగ్నమై ఉన్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అక్కినేపల్లి అఖిల్ కళ్ళు కావాలని అడగగా విజయ్ కుమార్ కళ్ళు ఇచ్చాడు. అనంతరం అక్కడే కూర్చొని కళ్ళు తాగుతున్న అఖిల్ కొంతసేపటి తర్వాత విజయ్ కుమార్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. తన భార్యతో అక్రమ సంబంధం ఉందంటూ ఆరోపిస్తూ తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో విజయ్ కుమార్‌పై దాడి చేసినట్లు మృతుడి భార్య గొడిశాల శ్వేత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దాడిలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్న విజయ్ కుమార్‌ను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య శ్వేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# ప్రజల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన జనసేన నేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



వేసవి ఎండలు తీవ్రత నైపద్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన పార్టీ నాయకుడు చౌటుపల్లి శివ ఆధ్వర్యంలో కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో ని దేవరపల్లి బస్టాండ్, కొవ్వూరు బస్టాండ్‌లలో ప్రతిరోజూ ప్రజలు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలింగ్ టిన్నులు ఏర్పాటు చేయడం జరిగిందిఈ సేవా కార్యక్రమానికి సహకరించిన కొవ్వూరు నియోజవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చౌటుపల్లి సాంబశివరావుకి ప్రజలుఅభినందనలు. తెలియజేశారు



# ప్రభుత్వ బడినిరక్షించుకుందాం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రభుత్వ బడిని రక్షించుకుందాం అంటూ కొవ్వూరు మండలం ఐ.పంగిడి పి ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పంగిడి, దేచర్ల, గోవర్ధనగిరి మెట్ట, కాపవరం గ్రామాలలో గత నాలుగు రోజులు గా ప్రైవేట్ స్కూల్లో కి వెళుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లీ దండ్రులను కలిసి ఒప్పించి వేలాది రూపాయలు పీజులు కట్టే కంటే ఉచితంగా చదవు అందించే ప్రభుత్వ బడిలో చేర్పించమంటూ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం కోట్లాది రూపాయలతో అనేక సంక్షేమాలు కొనసాగిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెబుతూ తల్లిదండ్రులను ఒప్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగిన శ్రీరామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన కనిపిస్తుందని ఆయన తెలియజేశారు గత నాలుగు రోజులుగా ఎండను సైతం లెక్కచేయకుండా ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ ద్వారా విద్యార్థులను బడికి చేర్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు దాదాపుగా 50 మందికి పైగా ప్రైవేట్ స్కూల్ నుంచి తమ బడికి చేర్పించామని చెప్పారు. తమ పాఠశాల పీఎం శ్రీ గా ఎంపికయ్యాక అనేక వినూత్న కార్యక్రమాలు, కోర్సులు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. తమ పాఠశాలలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్, కంప్యూటర్ వంటి ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సులకు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలం లోని పాఠశాలలో మా పాఠశాల మండలంలో మంచి ఫలితాలు, సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.పి. పి శాస్త్రి, ధనరాజ్, పీ.వీ రవికుమార్, మధులత, రషీదా,కళావతి,, సుసన్న రాణి, అరుణ కుమారి,రాజులమ్మ,శిరీష, రమాదేవి, మణికంఠ కుమార్ పీడీలు అచ్చయ్య రవికుమార్, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు



# ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌తో బోధన -డిజిటల్ విద్యలో ప్రభుత్వ బడి దూసుకెళ్తోంది

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**


తెలంగాణ విద్యా వారోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో గురువారం "బడిబాట" ర్యాలీతో పాటు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ విద్య అందిస్తున్నారని తెలిపారు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐ ఎఫ్ పి) ద్వారా విద్యార్థులకు ఆధునిక పద్ధతుల్లో బోధన జరుగుతోందన్నారు ఇదే పాఠశాలలో చదివిన తన భార్య పప్పుల శారద ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండగా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉన్న చదిరం శ్రీనివాస్ కూడా ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి అని పేర్కొన్నారు ఈ పాఠశాలలో చదివిన అనేక మంది ఉపాధ్యాయులు డాక్టర్లు ఇంజినీర్లు పోలీసు ఉద్యోగులుగా స్థిరపడినట్లు తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రమేష్ బాబు ఉపాధ్యాయులు శ్రీధర్ వెంకటరమణ శ్రీనివాస్, కవిత మల్లయ్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి ఉమ తల్లిదండ్రులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు అనంతరం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల చేర్పుపై అవగాహన కల్పించారు



# ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బండ అంజయ్య అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,00,000 రూపాయల విలువ గల ఎల్‌ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.6006/CMRF-LOC/2026, Dated:14-05-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:10-05-2026

The Hon'ble Chief Minister desires that the treatment of Banda Anjaiah, S/O RAMAIAH, H.NO 6-139, NARAYANAPUR, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,00,000/-(Rupees One Lakh Only) to undergo EXPLORATION, NEUROLYSIS, NERVE REPAIR.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Banda Anjaiah, S/O RAMAIAH, H.NO 6-139, NARAYANAPUR, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు మరియు ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ 24/7 నిరంతరం పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పండుగ సమయంలో ఎవరైనా అనుమానాస్పద ఘటనలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గమనిస్తే వెంటనే జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 8712686133 లేదా అత్యవసర సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ప్రధాన సరిహద్దు ప్రాంతాల్లో 6 ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాటిలో 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని, వాహనాలను ఆపడం లేదా తనిఖీలు నిర్వహించే అధికారం కేవలం ప్రభుత్వ విభాగాలకు మాత్రమే ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. వ్యక్తులు లేదా సంస్థలు స్వయంగా తనిఖీలకు దిగడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద స్థితిగతులను గమనించినట్లయితే స్వయంకృత చర్యలకు పాల్పడకుండా, వెంటనే 8712686133 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా అత్యవసర సహాయం కోసం డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియా వేదికలపై ద్వేషపూరిత, రెచ్చగొట్టే లేదా మత సామరస్యాన్ని దెబ్బతీసే పోస్టులు, వీడియోలు ప్రచారం చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ



పరస్పర గౌరవం, సోదరభావంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించే వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని, ప్రజలందరూ పోలీసులతో సహకరించి జిల్లాలో శాంతిని కాపాడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కోరారు.

# 20న హైదరాబాద్ లో మందుల షాపులు బంద్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఇ-ఫార్మసీ, ధరల సమస్య, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి నిర్దిష్టమైన విధానపరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా ఒక రోజు బంద్ కు పిలుపునిచ్చింది. ఏఐఓసీడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరగనున్న బంద్ పై జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ బంద్ లో పాల్గొని మందుల షాపులను మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు సంజయ్ కుమార్ మోడీ, చౌదరి, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, నవనీత్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా, డి.నాగభూషణం, ఎమ్మాడి రాములు, వై.అరవింద్ కుమార్, సతీష్ కుమార్, అరవింద్ కుమార్ అగర్వాల్, మేమత్ కుమార్, రామ్ ప్రకాష్ అగర్వాల్, శరద్ గుప్తా, కేశవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.




# రూ.1 లక్ష వరకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో లో ధరఖాస్తుల స్వీకరణ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా 10వ్త పాస్, ఇంటర్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా మార్క్స్ / గ్రేడింగ్ ఆధారంగా రూ. 1 లక్ష వరకు స్కాలర్‌షిప్ కు ఎంపిక చేయడం జరుగుతుందని హైదరాబాద్, పంజాగుట్ట లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ 100 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులకు ఆన్‌లైన్‌లో శిక్షణ, ఈ ప్రోగ్రామ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ్త పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది 100 కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులు ఆన్లైన్ లో నేర్చుకునేందుకు 1 లక్ష వరకు కోర్సు ఫీజు లో రాయితీ కల్పిస్తారు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ



ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఈ క్రింద తెలిపిన వెబ్సైటు లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవలెను.

ఆన్లైన్ లో అప్లై చేసుకునేందుకు వెబ్సైటు:
కాంటాక్ట్ ఫోన్ నెంబర్: 9505800050

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 44 రోజుల ఆదాయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రూ.2,00,17,810/- నగదు రూపం లో ఆదాయం మిశ్రమ బంగారం -- 175 గ్రాములు మిశ్రమ వెండి -- 12 కిలోల 200 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 44 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

రూ.2,00,17,810/- నగదు రూపం లో ఆదాయం మిశ్రమ బంగారం -- 175 గ్రాములు,లి మిశ్రమ వెండి -- 12 కిలోల 200 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారులి .

ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధి అధికారి సహాయ కార్య నిర్వహణాధికారులు, అధికారులు పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.









# ఓటర్ల నమోదులో అఖిలపక్షాలు భాగస్వాములు కావాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### వేములవాడ ఆర్డీఓ కే.ఎస్.బి కుమారి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో చేపట్టే ఓటర్ల నమోదు కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల శ్రేణులు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని నూతన ఆర్డీఓ కే.ఎస్.బి. కుమారి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లకు రాజకీయ పార్టీల పక్షాన బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఇప్పటికే ప్రతి బూత్‌కు ఒక బూత్ లెవల్ అధికారిని నియమించినట్లు తెలిపారు.ప్రభుత్వ బిఎల్ఓ లు, రాజకీయ పార్టీల బిఎల్ఏ లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓట్లలో మార్పులు చేర్పుల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆర్డీఓ కోరారు. ఎలాంటి బోగస్ ఓటర్లకు తావులేకుండా, మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించేలా చూడాలన్నారు. అలాగే డబుల్ ఓట్లు లేకుండా, ఓటర్ల



పేర్లు, చిరునామాల్లో తప్పులు దొర్లకుండా క్షేత్రస్థాయిలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, పార్టీ ప్రతినిధులను ఆదేశించారు.

అంతకుముందు, వేములవాడ నూతన ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన కేఎస్ బి. కుమారి నీ అఖిలపక్ష నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వి. నిత్యానందరావు, బీఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్, బీజేపీ నాయకులు పిన్నింటి హన్మాండ్లు, టీడీపీ నాయకులు చింతలకోటి రామస్వామి గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, డీఏఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పేలిన యూపీఎస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### భయాందోళనకు గురైన ఉద్యోగులు

### తాత్కాలికంగా నిలిచిన రిజిస్ట్రేషన్లు



వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అకస్మాత్తుగా కంప్యూటర్ సిస్టమ్‌కు సంబంధించిన యూపీఎస్ పేలిపోవడంతో కార్యాలయ సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. కార్యాలయంలో ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో అప్రమత్తమైన ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అయితే ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. యూపీఎస్ పేలిన కారణంగా కార్యాలయంలో విద్యుత్ సరఫరా, కంప్యూటర్ వ్యవస్థలకు అంతరాయం ఏర్పడటంతో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ విషయాన్ని సబ్ రిజిస్ట్రార్ విజయ భాస్కర్ వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై సబ్ రిజిస్ట్రార్ విజయ భాస్కర్‌ను వివరణ కోరగా, యూపీఎస్ బ్లాస్ట్ అయిన విషయం నిజమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకునే ప్రజలు సాంకేతిక నిపుణులు వచ్చి యూపీఎస్ మరమ్మత్తు పనులు పూర్తి చేసిన అనంతరం మాత్రమే స్లాట్‌లు బుక్ చేసుకోవాలని సూచించారు. మరమ్మత్తులు పూర్తైన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. అప్పటివరకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ సోలార్ ముద్దు.

## రాజనాల శ్రీహరి గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ముఖ్య ఉద్దేశం పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడు ఆధారపడవద్దని ఇతర దేశాల మీద ఆధారపడవద్దని ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకు అందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలి పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలి పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని అలాగాక ముఖ్యమంత్రులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి యొక్క సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని రాజనాల స్వేరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ నగర్ పార్కు స్థలాన్ని కాపాడాలి.






## భూకబ్జాదారుల ప్రయత్నాలను అడ్డుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ నగరంలోని 49, 50 డివిజన్ల పరిధిలో ఉన్న విద్యుత్ నగర్ కాలనీలో సుమారు 2000 గజాల పార్కు స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు గురువారం జేసీబీల సహాయంతో చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నించిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. కాలనీవాసుల సమాచారం ప్రకారం పార్కు స్థలంగా కేటాయించిన డిపి నెంబర్ 970/1, 970 బై ఏ తేదీ12.8.1992 కూడా లేఅవుట్ అనుమతి ఇచ్చింది. ఈ భూమిపై కొంతకాలంగా కన్నేసిన కబ్జాదారులు అకస్మాత్తుగా యంత్రాలతో ప్రవేశించి భూమిని చదును చేయడం ప్రారంభించారు. ఈ విషయంపై స్థానికులు ప్రశ్నించగా "ఈ స్థలం మాదే, మాకు సంబంధిత పత్రాలు ఉన్నాయి" అంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తూ ఆక్రమణ చర్యలకు పాల్పడినట్లు కాలనీ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆరోపిస్తున్నారు. గతంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ స్థలానికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు గుంతలు తవ్వి పనులను మధ్యలోనే నిలిపివేయడంతో స్థలం నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు తెలిపారు. అదే అదనుగా భావించిన భూకబ్జాదారులు ఇప్పుడు పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సుబే దారి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని భూకబ్జాదారులను అక్కడి నుండి వెళ్లగొట్టారు. ఈ స్థలంపై ఇరు వర్గాలు రుజువులు చూపించాలని. అప్పటి వరకు ఇక్కడ ఎవరు ఉండదని ఇది పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోని భూమి అని పోలీసులు ఆక్రమణకు పాల్పడే వ్యక్తులను పంపించారు. విద్యుత్ నగర్ కాలనీలో పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఉపయోగపడే ఏకైక పార్కు స్థలాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే గ్రేటర్ హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవాలని, పార్కు స్థలానికి పూర్తి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మించాలని, హరితహారం కింద మొక్కలు నాటి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# పీఎం సూర్యఘర్ – పీఎం కుసుమ్ పథకాలపై అవగాహన కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పీఎం సూర్యఘర్ యోజన ప్రచార కార్యక్రమాలలో భాగంగా గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో టీజీ రెడ్కో మేనేజర్ గంధం రాజేందర్ అధ్యక్షతన వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొని సూర్యశక్తిని విద్యుత్ శక్తిగా మార్పిడి చేసుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం సూర్యఘర్ యోజన కింద 1 కిలోవాట్‌కు రూ.30,000, 2 కిలోవాట్లకు రూ.60,000, 3 కిలోవాట్లకు రూ.70,000 వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు ఆయన వివరించారు. సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించవచ్చని అన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందే అవకాశమూ ఉందన్నారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా సుమారు 25 సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ లభిస్తుందని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజేందర్ కోరారు. అలాగే పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరం అవుతుందని, ఆ భూమి సమీప సబ్‌స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని చెప్పారు. ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం సుమారు రూ.3.5 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోందని, రుణ సదుపాయాలు కూడా కల్పించబడనున్నాయని గంధం తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు సంవత్సరానికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ.52 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. పీఎం కుసుమ్ రెండో విడత




మార్గదర్శకాలు విడుదలైన వెంటనే రైతులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, వరంగల్ వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, ఛాంబర్ సెక్రెటరీ మడూరి వేదప్రకాష్, ట్రాన్స్ కో అశోక్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం.

వరంగల్ బ్యూరోనీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆణిముత్యాలైన టెన్త్, ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేశారు. వరంగల్ నగరంలోని శివనగర్ ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు వాళ్ళ స్కిల్స్ ను గుర్తు చేస్తూ 85 మంది పిల్లల్ని గుర్తించి సన్మానం చేయడం జరిగిందన్నారు. అన్ని రంగాలలో కూడా ఆర్యవైశ్యులు ముందుండాలని ప్రధానంగా విద్యా రంగంలో మన పాత్ర కీలకంగా ఉండాలని ఈరోజు మెరిట్ సాధించిన పిల్లలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో మీ గోల్ రీచ్ కావాలని అందరూ ఉన్నత పదవులు పొందాలని మన తల్లిదండ్రుల కష్టాలను గుర్తు చేస్తూ అనేక ఉన్నత చదువులు చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని 200 మంది విద్యార్థులకు స్టైఫండ్ అందిస్తారని తెలిపారు. పేదరికంలో ఉన్న వాళ్ళందరిని గుర్తించి రవీంద్రభారతిలో ప్రోత్సాహకాలు అందిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, ఓలం సదాశివుడు నాయకులు పాలారపు కృష్ణమూర్తి, యాద రవికుమార్. సింగిరికొండ మాధవశంకర్, మహిళా విభాగం నాయకులు రాజమణి, సుప్రియ, సంపూర్ణ వనజ, రజిత, వీరభద్రయ్య, దివ్వెల పూర్ణ, చిన్నాల సురేష్, సిరి చిట్స్ అధినేత ఎల్లంకి రాజయ్య, పట్టూరు సుధాకర్, సుద్దాల రమేష్, పాల సత్యం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మెరిట్ వచ్చిన వారికి పది మందికి పట్టూరు సుధాకర్ రూ.1,000 చొప్పున అందచేశారు. ఈ కార్యక్రమంలో 85 మంది విద్యార్థులతో పాటు వాళ్ళు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రాజ్యనిర్బంధాన్ని ప్రశ్నించిన హక్కులనేత బుర్ర రాములు.

## ఖిలా వరంగల్ లో బుర్ర రాములు 15వ వర్ధంతి సభ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



ప్రజలపై రాజ్యం చేసే ఆకృత్యాలను హక్కుల ఉల్లంఘనను ప్రశ్నించి ఎదిరించి నిలబడ్డ ప్రజల మనిషి డాక్టర్ బుర్ర రాములు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఖిలా వరంగల్ కోట సెంటర్లో మానవ హక్కుల నేత డాక్టర్ బుర్ర రాములు 15వ యాది సభను జిల్లా హక్కుల నేతలు ప్రజాస్వామికవాదులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా జరిపారు. ముందుగా బుర్ర రాములు చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం రెండు నిమిషాలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కడారి భోగేశ్వర్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ బుర్ర రాములు కూతురు జన మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు పాలకుర్తి సత్యం సాదు రాజేష్ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు మాట్లాడారు. వీరు మాట్లాడుతూ డాక్టర్ బుర్ర రాములు విద్యార్థి దశ నుండే ప్రగతిశీల భావాలు కలిగి విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి కృషి చేశాడని అదే క్రమంలో కాకతీయ యూనివర్సిటీలో లెక్చరర్ గా పని చేస్తూ పౌర, మానవ హక్కుల సంఘాలలో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న హక్కుల ఉల్లంఘనను ప్రశ్నించేవాడని అన్నారు దేశవ్యాప్తంగా వివిధ సామాజిక ఉద్యమాలపై నాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన నిర్బంధాన్ని నిజ నిర్ధారణ కమిటీల ద్వారా సమాజానికి తెలిపేవాడని అన్నారు .నాటి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను బట్ట బయలు చేసేవాడని ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ ల ప్రభుత్వాలు చేసిన బూటకపు ఎన్కౌంటర్లనుతమ సంఘ నిజనిర్ధారణ కమిటీ ద్వారా వాస్తవ విషయాలను ప్రజలకు తెలియపరచాడన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రజాస్వామిక హక్కులపై దాడి చేస్తున్నద అన్నారు. భూపరాయికరణ ఆదివాసీ హక్కుల ఖననం మైనారిటీ ప్రజలపై దాడులు హత్యలు సర్వ సాధారణంగా మారిపోయాయని అన్నారు. ప్రజల హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించుటకు పని చేయడమే డాక్టర్ బుర్ర రాములు కు మనం అందించే ఘనమైన నివాళి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ న్యాయవాది మైదం జయపాల్ నలిగింటి పాల్ బెల్లంకొండ రమేష్ పూర్ణచందర్ గద్దల సంజీవ బండి వెంకటేశ్వర్లు భైరబోయిన ఐలయ్య మైదంపాణి ఆర్ కృష్ణ ప్రభాకర్ లతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ బడుల్లోనే సాధ్యం.

## వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలే సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని, ఎటువంటి ఒత్తిడికి లోను కానటువంటి విద్య ప్రభుత్వ విద్యా సంస్థలలోనే సాధ్యమని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. కృష్ణా కాలనీ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో జరిగిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న విద్యా వారోత్సవాలలో నేడు జరిగిన బడిబాట ర్యాలీ మరియు తల్లిదండ్రుల టీచర్ల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాల నుండి జిల్లా మొదటి ర్యాంక్ స్టేట్ రెండవ ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణమని, అందుకు కారకులైన విద్యార్థులు, టీచర్లు తల్లిదండ్రులను ప్రశంసించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సమగ్ర విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలను సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో అద్భుత ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా మెడికల్ ఆరోగ్య శాఖాధికారి సాంబశివరావు పారా మెడికల్ కోర్సు చేస్తున్న విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీర ఉపేందర్ మాట్లాడుతూ, బడి షిఫ్ట్ పద్ధతిలో నడిచినా సరే ఇంతటి ఫలితాలను సాధించడం మా ఉపాధ్యాయుల విద్యార్థుల కృషి, అంకితభావమేనని, రాబోయే సంవత్సరం మరిన్ని మెరుగైన ఫలితాలను సాధిస్తామని చెప్పారు. అనంతరం కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస శర్మ తమ ప్రసంగంలో లెక్చరర్ల ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సందీప్ కుమార్, డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు, గందె రమేష్,భవాని, సదాలక్ష్మి, రాజేష్, చింతం నాగరాజు మరియు లెక్చరర్లు రమణా రెడ్డి, ప్రవళిక, సంగీత, శ్వేత తదితరులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ బ్యాచ్ విద్యార్థుల.

## పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదిి మే 25

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బి.ఎ, బికాం, బిఎస్సీ డిగ్రీ (శీశ్రీస) బ్యాచ్ విద్యార్థుల పరీక్ష ఫీజు మే 25 లోపు చెల్లించాలని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో చేరిన (ఎఝతీ ఙఱంవ) విద్యార్థుల బ్యాక్ లాగ్ పేపర్స్ ఉన్నవారు 2016 కన్నా ముందు ఓపెన్ యూనివర్సిటీలో చేరిన విద్యార్థులు బ్యాక్ లాగ్ పేపర్స్ ఉన్నవారు =వాఝాసఎఱంంఱశీఱ తీసుకుని పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఙఙఙ.ఎతీఝశీబశీఅశ్రీఱఅవ.ఱఅ వెబ్ సైట్ లో ఖ+ (ఎఝతీ ఙఱంవ) శ్రీశీస్త్రఱఅ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకోసం స్టడీ సెంటర్లలో సంప్రదించాలన్నారు.

# చెన్నూరి ఎల్లయ్య ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

## బీసీ సంఘం నాయకులు

## పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు చెన్నూరి స్వామి, రాజు ముదిరాజ్ ల తండ్రి చెన్నూరి ఎల్లయ్య దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎల్లయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నర్సంపేట మండల కార్యదర్శి మారపాక రమేష్, చెన్నారావుపేట మండల నాయకులు చామంతుల రమేష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెన్నూరి సాంబయ్య, చెన్నూరి రాజు, కోరె మల్లయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.



# దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు.

## వారసత్వ భూమి వ్యవహారంలో రూ.10 వేల లంచం తీసుకుంటూ ఆర్ఐ పట్టివేత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.వారసత్వ భూమికి సంబంధిత ఫైల్ పరిష్కారం కోసం రూ.10 వేల లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ ను ఏసీబీ అధికారులు ాం డ్ ఎ్ శ్య ం డా డ్ గా పట్టుకున్నారు.మండలంలోని మధిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజు తన తండ్రి నర్సయ్య మరణంతో తన తండ్రి పేరు మీద ఉన్న 27 గుంటల వ్యవసాయ భూమి పట్టా చేసుకునేందుకు వారసత్వ భూమి నమోదు ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఫైల్ను ముందుకు జరిపేందుకు ఆర్ఐ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు పక్కా ప్రణాళికతో డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు.తహసీల్దార్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు ఆర్ఐను అదుపులోకి తీసుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు..అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి, సంబంధిత పత్రాలను సీజ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది..ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ.

## హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్.

## ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కి క్షేత్ర స్థాయి పరిశీలనలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ను జారీ చేస్తామని హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేకాధికారి గురువారం నగర పరిధి లోని దేశాయిపేట వెంకట్రామ జంక్షన్ హంటర్ రోడ్డు జే ఎస్ ఏం స్కూల్ ప్రాంతం నయీమ్ నగర్ సురేంద్రపురి ప్రాంతాల్లో ప్రత్యక్షం గా పరిశీలించి అందజేసిన ధ్రువ పత్రాలతో పాటు కొలతలు వేసి పరిశీలించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్/ బల్దియా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ భవన నిర్మాణ అనుమతులకు అవసరమైన ధ్రువపత్రాల సమర్పణ తో పాటు సూచించిన మార్గదర్శకాలను పాటిస్తేనే అనుమతుల తో పాటు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ను జారీ చేస్తామని తెలిపిన కలెక్టర్ అనుమతుల కోసం సమర్పించిన పత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ టి పి ఎస్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.




# అర్బన్ ఛాలెంజ్ ఫండ్ విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న


## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ అమలు విధి విధానాలపై కమిషనర్ ఫర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డా. టి.కే. శ్రీదేవి గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బల్దియా ప్రత్యేకాధికారి శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీడీఎంఏతో పాటు జిల్లా కలెక్టర్ నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులు, అమలు విధానాలు, సంబంధిత నియమ నిబంధనలు, సమగ్ర డీపీఆర్ (డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారీపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి సుమారు నిధుల మంజూరు కానున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిధులతో నగర మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభించనున్నట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్ రావు, ఈఈలు రవి కుమార్, సంతోష్ బాబు, మహేందర్, మాధవీలత, కేడబ్ల్యూఎఫ్ ప్రతినిధి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలి కన్నీటి గాథ.






## "ఇందిరమ్మ ఇల్లు కట్టుకోనివ్వండి" అంటూ వేడుకుంటున్న జన్ను శాంతమ్మ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలో ఓ వృద్ధురాలి ఆవేదన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వరంగల్‌లోని వెంకట్రామ థియేటర్ సమీపంలోని పెట్రోల్ బంక్ పక్కన ఉన్న భగత్‌సింగ్ నగర్ కాలనీలో గత 19 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న జన్ను శాంతమ్మ అనే వృద్ధ మహిళ తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు కూడా అడ్డంకులు ఎదురవుతున్నాయని కన్నీటి పర్యంతమవుతూ మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.భర్త మరణించిన తర్వాత కూడా అదే స్థలంలో ఒంటరిగా జీవనం సాగిస్తున్న శాంతమ్మను ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. మొదటి విడత బిల్లు కూడా విడుదల కావడంతో ఆ డబ్బులతో బేస్‌మెంట్ పనులు పూర్తి చేసి పిల్లర్లు వేసుకోవడంతో పాటు బోర్ కూడా తవ్వించుకున్నారు. ఇక గోడల నిర్మాణం ప్రారంభిద్దామని సిద్ధమవుతున్న సమయంలో స్థానిక రాజకీయ నాయకుడు రేపూడి భాస్కర్ మరియు అతని కుమారుడు వచ్చి "ఈ స్థలం మాది" అంటూ తనను బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వృద్ధురాలు ఆరోపించారు."నాకు భర్త లేడు... నేను ఒంటరి మహిళను... 19 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాను... ప్రభుత్వం కూడా నాకు ఇల్లు మంజూరు చేసింది... అయినా నన్ను భయపెట్టి నా జాగాను కబ్జా చేయాలని చూస్తున్నారు" అంటూ శాంతమ్మ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఇదే విషయమై ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రెండో విడత ఇందిరమ్మ నిధులు విడుదల కాకుండా అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు చేసి డబ్బులు ఆపించారని కూడా రేపూడి భాస్కర్‌పై ఆరోపణలు చేశారు.స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ, "ఒక వృద్ధురాలికి ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు కూడా కట్టుకోనివ్వకపోవడం అమానుషం. అధికారులు వెంటనే స్పందించి ఆమెకు రక్షణ కల్పించాలి. రేపూడి భాస్కర్ మరియు అతని కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలి" అని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని బాధితురాలు జన్ను శాంతమ్మకు న్యాయం చేయాలని, ఆమెకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని అందులో గౌరవంగా జీవించేలా సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట హాజరు కానున్న డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేతల ఫోన్లు అక్రమంగా ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో భాగంగా కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సైబర్ టవర్స్‌లోని సిట్ కార్యాలయంలో హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసుల మేరకు గంప ప్రసాద్ సిట్ విచారణకు హాజరు కానున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లు అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది.
ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక నేతలను సిట్ అధికారులు ప్రశ్నించగా, వివిధ జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకుల నుండి కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు గంప ప్రసాద్‌ను సిట్ విచారణకు పిలిచినట్లు సమాచారం.ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన అంశాలపై గంప ప్రసాద్ వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేయనున్నట్లు తెలిసింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో పిసిసి,రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్



కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ , చాట్ల రాజేశ్వర్ ,మరియు డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ లక్క పత్తిని గంగాధర్, వడ్ల సురేష్, టింకు భరత్ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట హాజరు కానున్న డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేతల ఫోన్లు అక్రమంగా ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో భాగంగా కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సైబర్ టవర్స్‌లోని సిట్ కార్యాలయంలో హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసుల మేరకు గంప ప్రసాద్ సిట్ విచారణకు హాజరు కానున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లు అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది.ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక నేతలను సిట్ అధికారులు ప్రశ్నించగా, వివిధ జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకుల నుండి కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు గంప ప్రసాద్‌ను సిట్ విచారణకు పిలిచినట్లు సమాచారం.ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన అంశాలపై గంప ప్రసాద్ వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేయనున్నట్లు తెలిసింది.
ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో పిసిసి,రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ , చాట్ల రాజేశ్వర్ ,మరియు డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ లక్క పత్తిని గంగాధర్, వడ్ల సురేష్, టింకు భరత్ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# కామారెడ్డిలో నీట్ పేపర్ లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకొని భవిష్యత్తు కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే, పేపర్ లీక్‌ల వంటి ఘటనలు వారి ఆశయాలను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన పరీక్ష అని, అలాంటి పరీక్షలో పేపర్ లీక్ జరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్ మాట్లాడుతూ,పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటుంటే, కొందరు అక్రమాలకు పాల్పడుతూ పరీక్షా వ్యవస్థను అపవిత్రం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. పేపర్ లీక్‌ల వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి అని హెచ్చరించారు.అలాగే విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి రూరల్ అధ్యక్షులు రాజా గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, యూత్ కాంగ్రెస్ కామారెడ్డి మండల అధ్యక్షులు రామ్ కుమార్, షేరు, సిద్దిక్, యూనుస్,







కాళ్ల గణేష్, వడ్ల సురేష్, భరత్ టింకు, జమీల్, సుపియన్, హనుమాన్ల రవి, అనిల్, బషీర్, నిరంజన్, అనిరుద్ గౌడ్, పెద్ది శీను, రషీద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి లక్కపతిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# మూడపల్లి లో వాహనాల తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చందుర్తి ఎస్ఐ జిల్లేల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు, ఈ సందర్భంగా వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు ఇచట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు




# రాజంపేట ఎస్‌బీఐ బ్యాంకులో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు మరియుమహిళల భద్రత, వేసవి జాగ్రత్తలపై పోలీస్ కళాబృందం ప్రచారంకామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాజంపేట మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల రక్షణ మరియు వేసవి కాలంల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, రాజంపేట సబ్-ఇన్‌స్పెక్టర్ బి. మహేష్ పర్యవేక్షణలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ, బ్యాంకు అధికారులు లేదా పోలీస్ అధికారులు ఎప్పటికీ ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు లేదా ఇతర వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అడగరని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలని, షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.వేసవి కాలంలో తగినంత నీరు తాగడం, మధ్యాహ్న వేళల్లో అత్యవసరమైతేనే బయటకు వెళ్లడం, ఎండ తీవ్రత నుంచి జాగ్రత్తలు పాటించడం వంటి సూచనలు చేశారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్స్ రామాంచ తిరుపతి మరియు వారి బృందం మాటలు, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కామారెడ్డి షీ టీమ్ సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు.



# విద్యా వారోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ సమావేశం







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో గురువారం రాజంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజంపేట మండలంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో క్లాస్ రూమ్‌ల నిర్మాణ అవసరాన్ని , మరమ్మత్తుల అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఏఈ పిఆర్‌ను వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధుల నుంచి 50 శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మిగితా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎమ్మార్వో, హెచ్ ఎం ఈశ్వర్, సర్పంచ్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.